తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
13 మే 2025
పేజీలు : 10



### ఏండ్ల నాటి భూ సమస్య

# భూ భారతితో పరిష్కారం

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- భూ పట్టా పంపిణీ చేసిన అదనపు కలెక్టర్ మాధురి





**సంగారెడ్డి ప్రతినిధి, మే 12 (జనం సాక్షి)**
ఏండ్ల నాటి భూ సమస్యను భూ భారతి ద్వారా పరిష్కారించడం జరిగిందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గుండ్ల మచ్చునూర్ గ్రామానికి చెందిన బేగరి శివయ్యకు సర్వేనెంబర్ 267/అ లో 13 గుంటల పట్టా భూమి ఉంది. అయితే 2018 నుంచి ధరణిలో భూ వివరాలు పరిశీలిస్తే ఆ భూమి ధరణి సాంకేతిక నిషేధిత జాబితాలో ఉంది. ఆ రైతు వందల సార్లు అధికారుల చుట్టూ కోట్ల చుట్టూ తిరిగి తిరిగి సమస్య పరిష్కరించక అలసిపోయాడు. గత మాస ంలో ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేశాడు. ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించే విధానంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రత్యేక చొరవ చూపుతూ ఈ సమస్యను ధరణి సాంకేతిక నిషేధిత సమస్య నుండి నేటి భూభారతి చట్టంతో ఆ సమస్యను వెంటనే పరిష్కరించి నిషేధిత జాబితా నుండి రైతు సొంత భూమిగా మార్చి నేటి ప్రజావాణి కార్యక్రమంలోనే తంబు (వెలిముద్ర) వేయించి సమస్యను చాలా త్వరగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిష్కరించారు. పరిష్కరించిన సమస్యను రైతు పట్టా భూమి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి రైతుకు అందజేశారు. 2018 నుంచి ఈ సమస్య ఉందని ఎన్నోసార్లు కార్యాలయాల చుట్టూ తిరిగానని సమస్య పరిష్కారం కాలేదని నేటి ప్రజావాణిలో తన సమస్య పరిష్కారం దొరకడంతో సంతోషంగా ఉందని రైతు జిల్లా కలెక్టర్‌కి రైతు బేగారీ చిన్న శివయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

### పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి

**హుస్నాబాద్, మే 12 (జనంసాక్షి)**
హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సతీ సమేతంగా పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి కాళ్లకు ఆరు కిలోల రెండు వెండి తొడుగులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. డోలు వాయిద్య కారులతో కలిసి నృత్యం చేసి అందరిని ఉత్సాహపరచారు. హుస్నాబాద్ ఎల్లమ్మ ఉత్సవాలు, బోనాలు నేడు వైశాఖ పౌర్ణమి నుండి ప్రారంభమయ్యాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. మళ్ళీ పౌర్ణమి వరకు జరిగే ఉత్సవాల్లో లక్షలాది మంది పాల్గొని అంగరంగ వైభవంగా జరుపుకుంటారన్నారు. హుస్నాబాద్ నాయకులు, ప్రజలంతా వచ్చే భక్తులకు ఆతిధ్యం ఇచ్చి ఇందులో భాగస్వామ్యం అవుతారని పేర్కొన్నారు.

ప్రభుత్వం పక్షాన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు కొంగు బంగారంగా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం ఇస్తుందన్నారు. అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలనీ, కాకతీయుల కాలం నాటి నుండి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నుండి హుస్నాబాద్ ఎల్లమ్మకు చరిత్ర ఉందన్నారు. ఉత్సవాల్లో బోనాలు, పట్నాలు, ఒడిబియ్యం కార్యక్రమాలు జరుపుకుంటారనీ, అందరూ సుభిక్షంగా ఉండాలని ఎల్లవ్వ తల్లి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని వేడుకుంటున్నట్లు వెల్లడించారు. నేడు అమ్మవారి కళ్యాణ మహోత్సవంతో ప్రారంభమైన జాతర ఉత్సవాలు నెల రోజులపాటు కొనసాగుతాయి. ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాలరీపై అవగాహన అవసరం

### - ఎస్పీ పరితోష్ పంకజ్ - రోడ్ ప్రమాదంలో మృతి చెందిన హోమ్ గార్డ్‌కు రూ. 30 లక్షల చెక్కు



**సంగారెడ్డి ప్రతినిధి, మే 12 (జనం సాక్షి)**
పోలీసు సాలరీ ప్యాకేజ్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సాలరీ ప్యాకేజ్ గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి "పోలీసు సాలరీ ప్యాకేజ్"కి మారవలసిందిగా సూచించారు. తేదీ 31.12.2024 నాడు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స పొందుతూ మృతి చెందిన హోమ్ గార్డ్ మచ్చేందర్ కుటుంబానికి యాక్సిస్ బ్యాంక్ ద్వారా యాక్సిడెంటల్ డెత్ క్రింద రూ.30 లక్షలను, ఇద్దరు పిల్లల ఎడ్యుకేషన్ కొరకు తలా రూ.2 లక్షల చొప్పున మొత్తం రూ: 34 లక్షలు మంజూరు కావడం జరిగిందన్నారు. చెక్కులను ఈ నెల 12 సోమవారం జిల్లా పోలీసు కార్యాల యంలో మచ్చేందర్ భార్య భాగ్యలక్ష్మికి అందజేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. అదేవిధంగా పోలీసు శాఖ నుండి రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్ త్వరగా అందేవిధంగా చూస్తామని, పోలీసు శాఖ వారికి, వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలను అంధించడం జరుగుతుందన్నారు. అధికారులు, సిబ్బంది పోలీసు సాలరీ ప్యాకేజ్ గురించి అవగాహన కలిగి, ఆయా బ్యాంక్ లలో ఉన్న సాలరీ అకౌంటులను పోలీసు సాలరీ ప్యాకేజ్‌లోకి మార్చుకోవాలసిందిగా సూచించారు. ఈ సందర్భంగా మచ్చేందర్ మరణానంతరం రావలసిన యాక్సిడెంటల్ బెనిఫిట్స్‌ను సకాలంలో అందించిన యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ రాజేందర్, బ్యాంక్ యాజ మాన్యాన్ని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి ఇ.కళ్యాణి, ఆర్.ఐ డానియెల్, రాజశేఖర్ రెడ్డి, యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ రాజేందర్, సిబ్బంది, మచ్చేందర్ కుటుంబసభ్యులు తదితరులు ఉన్నారు.



# రాష్ట్రంలో ప్రజా పాలన.. ప్రజలకు కొండంత ధైర్యం

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**శ్రీరంగాపూర్, మే 12 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి, మండల ఉపాధ్యక్షుడు పి అశోక్ రెడ్డి, కంబలాపూర్ మాజీ ఎంపిటిసి ఎల్లస్వామి, మండల సింగల్ విండ్ డైరెక్టర్ శ్రీను,మండల సోషల్ మీడియా కన్వీనర్ సోప్పరి రమేష్, బహుజన రమేష్, మాజీ వార్డ్ మెంబర్ అంజి,సోప్పరి బిసన్న,బొలెమోనీ మూర్తి, సంపత్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరంగాపూర్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ డివిజన్ నూతన ఏసిపిగా యస్. సదానందం



**హుస్నాబాద్, మే 12(జనంసాక్షి) :**
హుస్నాబాద్ డివిజన్ నూతన ఏసిపిగా పదవీ బాధ్యతలు చేపట్టిన యస్. సదానందం, సోమవారం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అభినందించి హుస్నాబాద్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని సూచించారు. అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా విసబుల్ పోలీసింగ్‌పై దృష్టి సారించాలని తెలిపారు.



## ప్రజావాణికి 28 ఫిర్యాదులు

**నారాయణపేట జిల్లా బ్యూరో మే 12 (జనం సాక్షి):**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులకు సూచిం చారు. ప్రజావాణి సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 28 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి.సి. ఈ.ఓ.ఎం.వి. శైలేష్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ చెక్కుల పంపిణీ



**వీపనగండ్ల మే 12 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలో గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు ఆధ్వర్యంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. కమలమ్మ 13500 /- గడ్డమీద భాగ్యమ్మ 5500/- బసవరాజ్ గౌడ్ 16000/- దయ్యపు సంధ్యారాణి 25000/- మద్దిలేటి 12,500 /- దయ్యపు చిన్నమ్మ 25 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు బసవరాజ్ గౌడ్, కావలి మహేష్, గోపి, యాదయ్య, సంఘం వెంకటయ్య, వంశీ తదితరులు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.

**కల్వరాల గ్రామంలో..**
కల్వరాల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు జిల్లా పర్యాటక అధికారి నరసింహా అందజేశారు.

## నేడు కౌరంపల్లి మైసమ్మ జాతర మహోత్సవాలు

**నారాయణపేట మే 12 (జనం సాక్షి):**
మండలంలోని సింగారం గ్రామ శివారులోని కౌరంపల్లి మైసమ్మ జాతర మహోత్సవాలు మంగళవారం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, అలంకరణ,ప్రత్యేక పూజలు, అనంతరం సింగారం గ్రామం నుంచి మహిళలు బోనాలతో బయలుదేరి గ్రామ శివారులోని మైసమ్మ ఆలయం వద్ద చేరుకుని నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకొంటారని నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయంను సుందరంగా ముస్తాబు చేశారు.



# ఇందిరమ్మ! ఏమైందమ్మా ఇల్లు ?

- ఇందిరమ్మ గృహ నిర్మాణంలో ప్రభుత్వం మెలికలు
- లబ్ధిదారుల సంఖ్య లక్షలు- అర్హులైన అభ్యర్థులు వందలు
- వచ్చేది వర్షాకాలం - శిథిలావస్థలో ఇండ్లు పూరి గుడిసెలు
- ఏ పథకం చూసిన అంతే సంగతులు- పలితం శూన్యము.
- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్





**వనపర్తి బ్యూరో మే 12 జనంసాక్షి**
ప్రపంచంలోనే అతిపెద్ద భారతదేశం ప్రజాస్వామిక భారతదేశంలో అనేక రాష్ట్రాలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు కాలం గడిచినా కూడా ఇప్పటికీ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కూడు. గూడు. గుడ్డ. దిక్కు లేదు. ఏ ప్రభుత్వం వచ్చినా మాయ మాటలు గారడి కథలు చెప్పి ఓట్ల దండుకొని అధికారం లోకి రావడం తప్ప పేద ప్రజలకు కనీస అవసరాలలో ముఖ్యమైన గృహ నిర్మాణం సొంత ఇంటి కల నెరవేర్చలేకపోవడం మన దౌర్భాగ్యం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు 12 సంవత్సరాల కాలం అయినా కూడా గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అత్యాశకే గురయ్యారు. ప్రస్తుతం సొంత ఇంటి కల నెరవేరుస్తామని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు నిర్మిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణానికి గుండు సున్నా చూపిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు కూడా పేద ప్రజలకు గృహ నిర్మాణాన్ని సొంత ఇంటి కల నెరవేర్చలేకపోవడంలో ఘోరంగా విఫలమైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో కొన్ని లక్షల కోట్ల మంది పేద ప్రజలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద గృహ నిర్మాణం చేపడుతున్నాడని ప్రధానమంత్రి గృహ నిర్మాణం పథకం కింద తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం విధులు మంజూరు చేస్తుందని అట్టి నిధులను అడ్డగోలుగా రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని ఆయన ఆరోపించారు. 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటి స్థలం కలిగిన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిందని ఆ తర్వాత గృహ నిర్మాణ పథకానికి తూట్లు పొడుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దరఖాస్తులలో దాదాపు 50 లక్షల దరఖాస్తులు ప్రజలు ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం చేతకాక ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ మొక్కుబడిగా గ్రామాలలో ఒక్కరు లేదా ఇద్దరికీ మాత్రమే ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు మొదటి విడత లో ప్రతి మండలంలో కేవలం ఒక గ్రామం మాత్రమే ఎంపిక చేసి ఆ గ్రామంలో కూడా ఒకరిద్దరు లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసిందని ఆయన అన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఒకటి తర్వాత ప్రభుత్వం మాట మార్చిందని అన్నారు. ఎల్1. ఎల్ 2. ఎల్ 3. మూడు దశల్లో లబ్ధిదారులను ఎంపిక చేయడంలో అంతర్యం ఏముందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎల్ 1 కింద ఎంపికైన లబ్ధిదారులకు ఇప్పటివరకు బిల్లులు ఇవ్వకుండా నిర్మాణాలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆయన ఆరోపించారు. ఎల్ 1 కింద ఇంటి స్థలం కలిగిన ఇల్లు లేని లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అదేవిధంగా ఎల్ 2 కింద ఇల్లు ఇంటి స్థలం లేని లబ్ధిదారులను గుర్తించింది. అదేవిధంగా ఎల్ 3 లో పక్కా ఇల్లు కలిగిన లబ్ధిదారులు ఇంటి స్థలం కలిగిన లబ్ధిదారులు బ్యాంకుల్లో 50 వేల రుణం అప్పు ఉన్న లబ్ధిదారులు అదేవిధంగా ద్విచక్ర వాహనం రెండున్నర ఎకరాల భూమి ట్రాక్టర్. కార్లు కలిగిన లబ్ధిదారులను గుర్తించారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఈ విషయం చెప్పకుండా ఎన్నికల తర్వాత దొంగ నాటకాలకు చెరలేపుతుందని బిజెపి నాయకుడు మున్నూరు రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికల ముందు ప్రతి నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. ఎలాంటి కొర్రీలు కండిషన్లు లేకుండా ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయలేక ప్రజలలో వస్తున్న వ్యతిరేకతను గమనించి కేవలం మొక్కుబడిగా ఈ పథకాన్ని ఎక్కడో ఒకచోట కొంతమందికి మాత్రమే లబ్ధి చేకూరే విధంగా అమలు చేస్తుందని అన్నారు. అంతేకాక 400 చదరపు గజాల కంటే తక్కువ 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణం గల ఇంటి స్థలం ఉన్న లబ్ధిదారులు ఈ పథకానికి అర్హత లేదని కేవలం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న లబ్ధిదారులకే ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం చెప్పడం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొన్నది ముందే వర్షాకాలం ఈదురు గాలులు భయంకరమైన వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ నిరుపేద కుటుంబాల చెందిన లబ్ధిదారులు పూరి గుడిసెల్లో మట్టి మిద్దెలలో బిక్కు బిక్కు మని కాలం వెలదీస్తున్నారు. అలాంటి లబ్ధిదారులకు ఇంద్రమ్మ పథకంలో ఎంపిక చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీలోని నాయకులకు కార్యకర్తలకు ఈ పథకంలో చోటు కల్పించిందని బిజెపి నాయకుడు మున్నూరు రవీందర్ ఆవేదన చేశారు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయకుండా అధికార కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీల పేరుతో ఆ పార్టీ నాయకులకే ఈ పథకం అప్పజెప్పిందని అయినా కూడా ఈ పథకం అబ్బాస్ పాలవుతుందని అన్నారు. ఇప్పటివరకు మొదటి విడత ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో లబ్ధిదారులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదని ఇల్లు నిర్మించిన కూడా బిల్లు రాలేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని మున్నూరు రవీందర్ ఆరోపించారు. కేవలం ప్రతి నియోజకవర్గంలో కుంటి సాకు చెప్పుకోవడానికి మాడల్ ఇందిరమ్మ గృహ నిర్మాణాన్ని నిర్మించింది అని అలాంటి మోడల్ హౌస్ పేద ప్రజలకు ప్రభుత్వమే సొంతంగా నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా సిమెంటు. ఇనుము. ఇసుక. కంకర. ఇటుక ధరలతో ప్రజలు ఇంద్రమ్మ ఇల్లు నిర్మించుకోలేకపోతు న్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిజంగా చిత్తశుద్ధి ఉంటే స్వయంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రతి ఒక్కరికి నిర్మించి ఇవ్వాలని అప్పుడే ప్రభుత్వం చిత్తశుద్ధి బయటపడుతుందని ఆయన డిమాండ్ చేశారు. కేవలం భారతీయ జనతా పార్టీ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రధాని ఆవాస్ యోజన పథకం అద్భుతంగా అన్ని రాష్ట్రాల్లో అమలవుతుందని ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అన్ని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఆ నిధులను తెలంగాణ రాష్ట్రం పక్కదారి పట్టిస్తూ పేద ప్రజలకు గృహ నిర్మాణం లేకుండా గుడ్డిగా మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇప్పటివరకు మొదటి విడత ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒకలో 71 వేల నిర్మిసు_్తన్నట్లు ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది అయినా ఈ పథకం ముందుకు సాగడం లేదని ఆయన అన్నారు.

మే 12, 2025 సంవత్సరం నాటికి రెండో విడతల అభ్యర్థుల జాబితాను ప్రభుత్వం ప్రకటిస్తుందని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు రెండో విడత లబ్ధిదారుల జాబితా ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. కేవలం ఈ ప్రభుత్వం ఆలయాపన కోసం అధికారం కోసం ప్రజలను మభ్యపెడుతూ మాయమాటలతో గారడి చేస్తుందని బిజెపి నాయకుడు మున్నూరు రవీందర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇప్పటికే ఈ రాష్ట్రం అప్పులో రాష్ట్రంగా దివాలా తీసింది అని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం ప్రజలు గమనిస్తున్నారని ఇందిరమ్మ ఇంటి నిర్మాణం బిల్లులు ఈ ప్రభుత్వం చెల్లించే పరిస్థితిలో లేదని ప్రజలు నమ్మలేకపోతున్నారని అన్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఇంటి స్థలం కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలని ప్రభుత్వం స్పష్టంగా ఎన్నికల్లో హామీ ఇచ్చిందని వెంటనే ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజా వ్యతిరేకత రోజురోజుకు ప్రభుత్వం పైన తీవ్ర రూపం దాల్చిందని అన్నారు.

# వైభవంగా లక్ష్మీనరసింహ స్వాముల కళ్యాణం

- జ్యోతుల ప్రదర్శన
- తరలివచ్చిన భక్త సందోహం

**మాగనూర్ మే 12 (జనం సాక్షి):** మాగనూర్ మండల కేంద్రంలో సోమవారం శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఆవరణలోని నూతన కళ్యాణ మండపంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగింది. కళ్యాణ కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణతో వైభవంగా నిర్వహించారు. పూజారి నారాయణ దంపతులు కళ్యాణం పూజలో పాల్గొన్నారు. మహిళలు పెద్ద ఎత్తున జ్యోతుల సేవ నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం కమిటీ సభ్యులు అధ్యక్షులు వాకిటి వాబయ్య ప్రధాన కార్యదర్శి పి బాలు కోశాధికారి ఆలకుంట ఆంజనేయులు మాజీ అధ్యక్షులు కే కృష్ణయ్యలను ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మంటపం త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేసినందున సీనియర్ రాజకీయ నాయకులు గాదె నరసింహారెడ్డి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఉత్సవాలను తిలకించే దుకు వచ్చిన చుట్టూ పక్కల గ్రామాలే కాకుండా కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ఏర్పాటు చేశారు.





# జొన్నల కొనుగోలుతో రైతులు హర్షం

- పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్



**నాగల్గిద్ద మే 12 జనం సాక్షి)** ప్రభుత్వం కేంద్రాల ద్వారా జొన్నలు కొనుగోలు చేయడంతో రైతులు వర్షం వ్యక్తం చేస్తున్నట్లు పిఎసిఎస్ చైర్మన్ కె. శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నాగల్గిద్ద మండలంలో పిఎసిఎస్ ద్వారా జొన్నల కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా చివరి జొన్న గింజల వరకు కొనుగోలు చేయునట్లు తెలిపారు. రైతులు తాము పండించిన జొన్నలను ప్రభుత్వ కేంద్రాలలో అమ్మాలని సూచించారు.



# నర్మేట గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులుగా యాదగిరి



నియామక పత్రం అందజేస్తున్న కోపరేటివ్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్

**నంగునూరు, మే 12 (జనం సాక్షి)** నంగునూరు మండలం నర్మెట్ట గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా బంధారం యాదగిరిని సంఘం సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నాగిళ్ల చంద్ర శేఖర్ గౌడ్, డైరెక్టర్ గా వడ్లకొండ శ్రీనివాస్ దామక్కపల్లి



బాలవ్వ వీరన్నపేట అంజవ్వలను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. గ్రామ గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ధ్రువీకరిస్తూ నియామక పత్రాన్ని కోపరేటివ్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో అధ్యక్షుని గా ఎన్నుకున్న సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సంఘ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఐక్యతతోనే గౌడ్ అన్నల హక్కులను సాధించుకోవచ్చని తెలిపారు. ఎన్నికల అధికారులుగా కో-ఆపరేటివ్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, యాదగిరి, కోఆపరేటివ్ సూపరిండెంట్ వర్మ వ్యవహరించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# భగవంతుని నామస్మరణతో ప్రశాంతత



- భక్తిశ్రద్ధలతో పుణ్య స్మరణోత్సవము
- 108 శ్రీ శ్రీ శ్రీ శివయోగి శివాచర్య మహాస్వామి

**సంగారెడ్డి మే 12 (జనం సాక్షి)** భగవంతుడి నామస్మరణతోనే మనసుకు ప్రశాంతత చేకూరుతుందని 108 శ్రీ శ్రీ శ్రీ శివయోగి శివాచర్య మహాస్వామి పేర్కొన్నారు. సోమవారం సదాశివపేట మండలంలోని తంగెడుపల్లి గ్రామ శివారులో కొలువైన శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం,శ్రీ శ్రీ పూజ్య గురువర్యులు షట్స్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ గురు గంగాధర మహాస్వామి వారి 3వ పుణ్య స్మరణోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా 108 శ్రీ శ్రీ శివయోగి శివాచర్య మహాస్వామి మాట్లాడుతూ శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం జంగమయ్య గుట్టలో షట్స్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ గురు గంగాధర మహాస్వామి 3వ పుణ్య స్మరణోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలన్నదే పూజ శ్రీ గురు గంగాధర్ మహాస్వామి ఆశయమని ఆయన అన్నారు. ఆలయాలు, ఆశ్రమాలు ఆధ్యాత్మిక నిలయాలని అన్నారు. భగవత్ నామస్మరణ తోని ముక్తి లభిస్తుందని బోధించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ,మహిళలు పాల్గొన్నారు.

# బాల కిష్టమ్మ మృతదేహానికి రాజేంద్రప్రసాద్ యాదవ్ నివాళి



**శ్రీరంగాపూర్ మే 12 (జనం సాక్షి)** శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన కే శ్రీనివాస్ గౌడ్ గారి మాతృ మూర్తి కుందేన బాలకిష్టమ్మ స్వర్గస్తులైనారని తెలుసుకున్న వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరంగాపూర్ ఎక్స్ జెడ్పిటిసి ఎం. రాజేంద్రప్రసాద్ యాదవ్ వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట. పార్టీలీడర్ రామ్ చందర్, రామరాజు, పసుల రాముడు, శ్రీను, మహేష్ గౌడ్, మధు మధుమోహన్ గౌడ్డి, శ్రీరంగాపూర్ గౌడ సంఘం అధ్యక్షుడు నర్సన్ గౌడ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు నీరుగంటి వెంకటేష్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, ల్యాబ్ సురేష్, టిఆర్ఎస్ శ్రీరంగాపూర్ మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఆర్ వెంకటస్వామి, మాజీ రైతు బంధువు అధ్యక్షుడు గౌడ నాయక్,టిఆర్ఎస్ నాయకులు చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.


# బాధిత కుటుంబానికి డిఎన్ఆర్ ఆర్థిక సహాయం



**ఊర్కొండ, మే 12, (జనం సాక్షి) :** మండలంలో ఏ గ్రామంలో నైన ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నానని భరోసానిస్తున్నారు ద్వాప నిఖిల్ రెడ్డి. మండలంలోని జగబోయిన్ పల్లి గ్రామానికి చెందిన మొక్తాల మౌనిక అనారోగ్యంతో మృతి చెందారు. విషయం కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్వాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి 5000/- అందజేశారు. ఈ కార్యక్రమంలో లికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుగొండ సుధాకర్ రెడ్డి, గ్రామ ఉపాధ్యక్షుడు సయ్యద్ హైమద్ నాయకులు శ్యామ్ గౌడ్, మొక్తాల యాదయ్య, జంగయ్య గౌడ్, కృష్ణయ్య, గడ్డం శంకర్, మస్కురి యాదయ్యలి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి 'అభయ హస్తం'

**రేవల్లి, మే 12 (జనంసాక్షి)** గోపాల్ పేట్ మండల కేంద్రంలోని హరిజనవాడ చెందిన చెన్నగళ్ల తిరుపతయ్య (59) ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టౌన్ అధ్యక్షులు శివన్న, ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్య శీలా రెడ్డి తెలుపగా వారు ఎమ్మెల్యే మేఘారెడ్డి అభయ హస్తం ద్వారా బాధితుడి కుటుంబానికి 5000/- అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఉపాధ్యక్షులు నాగ శేషు యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, కేతేపల్లి వెంకటయ్య, కర్రోళ్ల శ్రీరాములు, గువ్వల రాములు, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# కున్సీలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనుల ప్రారంభం



**కృష్ణ, మే 12 (జనం సాక్షి):** కృష్ణ మండలం కున్సి గ్రామంలో సిసి రోడ్లు,డ్రైనేజీ పనులను గ్రామ కార్యదర్శి స్వామినాథ్ గ్రామ పెద్దలతో కలిసి సోమవారం ప్రారంభించారు. కున్సీ గ్రామ పంచాయతీ పరిధిలోని దళిత వాడలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా రూ.13 లక్షల వ్యయంతో మంజూరు అయిన 200 మీటర్ల డ్రైనేజీ, 180 మీటర్ల సీసీ రోడ్డు పనులను భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపీటీసీ రాంచందర్,రాజప్ప గౌడ్, సోంశేఖర్ గౌడ్, నల్లే నర్సప్ప,రాంచందర్ మాస్టర్, సిద్దప్ప మాస్టర్, టీ సుదర్శన్,పల్లె సురేష్, శరణప్పగౌడ , బి నర్సప్ప, పి ప్రభు, చంద్రశేఖర్, రాము, తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీ నరసింహా స్వామి అనుగ్రహం అందరిపై ఉండాలి

**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి, మే 12 (జనంసాక్షి):**
మహిమాన్వితుడైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అకాంక్షించారు. వనపర్తి మండలం చిమనగుంటపల్లి సమీపంలో వెలిసిన లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం జరిగిన స్వామి వారి కళ్యాణోత్సవాల్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులతో ముచ్చటించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. పాడి పంటలు సమృద్ధిగా పండాలని, రైతాంగంతో పాటు అన్ని వర్గాల ప్రజలు సుబిక్షంగా ఉండాలని లక్ష్మీ నరసింహ స్వామిని ప్రార్థించారు. కార్యక్రమంలో మాజీ మంత్రితో పాటు బీఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, శంషుద్దీన్ , దామోదర్ రావు, నారాయణ, విష్ణు, రమేష్ నాయక్, సత్య, స్వామి, చందు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన కొత్తకోట సిద్ధార్థ్ రెడ్డి



**మాగనూర్, మే 12 (జనం సాక్షి):** మండల కేంద్రంలో సోమవారం జరిగిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరై కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు కొత్తకోట సిద్దార్థ్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవాలయ కమిటీ నూతనంగా నిర్మించిన కళ్యాణ మంటపాన్ని పరిశీలించారు. కళ్యాణ మంటప నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన దేవాలయ కమిటీ అధ్యక్షులు వాకిటి వాబయ్య, ప్రధాన కార్యద ర్శి పి.బాలు, కోశాధికారి దండు ఆంజనేయులను అదేవిధంగా బ్రహ్మోత్సవాల్లో అన్నదానం కార్యక్రమం నిర్వహించిన దాతలను ఘనంగా సన్మా నించారు.

## ఉమా సంగమేశ్వరుడికి సకృత రుద్రాభిషేకం

**శివ్వంపేట మే 12 జనంసాక్షి :**
మండల పరిధిలోని పెద్దగొట్టిముక్ల గ్రామ శివారులోని ఉన్న ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయానికి సోమవారం జంట నగరాల తోపాటు ఉమ్మడి జిల్లాలోని మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో ఉమా సమేత సంగమేశ్వరుడని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు చండిక ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మొదటగా గణపతి పూజ జరిపిన తర్వాత మహాదేవుడికి న్యాస పూర్వక సకృత రుద్రాభిషేకం వేద మంత్రోర్చరనాల మధ్యన అత్యంత వైభవంగా జరిపారు. అనంతరం వేద పండితులు పసుపు, కుంకుమ గంధం, భస్మం, పంచామృతాలతో పుష్పాలతో ఇత్యధికాలతో అభిషేకాలు జరిపి, మహాకాల రుద్ర స్వరూపాన్ని అద్భుతం తీర్చిదిద్దారు. ఆ తదుపరి మంగళహారతి, మంత్ర పుష్పం లను పాటించి, భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ గవించారు. ఈ కార్యక్రమం ఆలయ నిర్వాహకులు గోలీపల్లి కవిత హన్మంత్ రెడ్డిలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతులను నిలువు దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ : బిఆర్ఎస్



**గద్వాల్ రూరల్ మే12 జనంసాక్షి**
రైతులను నిలువు దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ అని జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం గేటు ముందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కురువ పల్లయ్య నిరసన వ్యక్తం చేశారు. వరి రైతులకు మద్దతుగా వారు మాట్లాడారు. జిల్లాలోని ఉన్న 69 వడ్ల కొనుగోలు కేంద్రాలలో భారీ ఎత్తున దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు సెంటర్ నిర్వాహకులు తరుగు పేరుతో క్వింటంకు 2 కేజీలు అదనంగా వడ్లు తీసుకున్నారని గతంలో పలుమార్లు కలెక్టర్‌కి దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేదని వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు బస్తాకు 40 కేజీలు,బస్తా బరువు మాత్రమే కాంట వేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని ప్రతి రైతుకు గన్ని బ్యాగులు ఇచ్చి ఆ ధ్యానాన్ని వెంటనే కాంట వేసి మిల్లులకు తరలించాలని సెంటర్ల నిర్వాహకులు రైతుల నుండి వడ్లను దోపిడీ చేస్తూ రైతులను బ్లాక్ మెయిల్ చేసే పరిస్థితి నెలకొందని ఎక్కువ వడ్లు పడితేనే మీకు గన్ బ్యాగులు ఇస్తామని బెదిరించడం సమంజసం కాదని తెలిపారు.

పక్క రాష్ట్రాలు కర్ణాటక రాయలసీమ నుండి వచ్చే వడ్లను ఇక్కడ కొంతమంది దళారులు కాంట వేసి సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులకు తీవ్రమైన ఇబ్బంది కలుగుతుంది కాబట్టి వాటి పైన కూడా దృష్టి పెట్టాలని ఐజ మండలంలోని పలు గ్రామాల రైతులు రాజ పురం పులికల్ బైనపల్లె రైతులు వారి కొనుగోలు కేంద్రం గురించి ఫిర్యాదు చేసి అనంతరం రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్‌కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వడదెబ్బ నుండి ప్రజలు రక్షించుకోవాలి

**మల్దకల్ మే 12(జనంసాక్షి)**
ప్రస్తుత మండే ఎండాకాలంలో ప్రజలందరూ వడదెబ్బ భారి నుండి కాపాడుకొని వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి ప్రభుత్వ ఉద్యోగులు పాటల రూపంలో డప్పు కొడుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర చైర్మన్ వెన్నెల గద్దర్,జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఆదేశాలతో డిపిఆర్ఓ ఆరీఫుద్దీన్ సౌజన్యంతో సాంస్కృతిక సారథి జిల్లా ప్రభుత్వ కళాకారుల అధ్యక్షులు మొహమ్మద్ రాహుల్ నేతృత్వంలో సోమవారం మల్దకల్ మండలం మద్దెల బండ గ్రామంలో ప్రజలు కళాకారులు ఎండల నుండి కాపాడుకోవడానికి తగు జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.

## మరణించిన నర్సింగ్ విద్యార్థులకు సహాయం చెయ్యండి

**- సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్**



**గద్వాల్ రూరల్ మే12 జనంసాక్షి**
మరణించిన నర్సింగ్ విద్యార్థులకు తక్షణ సహాయం చెయ్యండి అని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు. గత నెల ఏప్రిల్ 29వ తేదిన జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన నర్సింగ్ విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని కలెక్టర్ ఫండ్ నుండీ తక్షణ సహాయం అందించాలని ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ చికిత్స పొందుతున్న విద్యార్థినికి ఆర్థికంగా చేయూత అందించాలని ఆయన గద్వాల్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. చనిపోయినా విద్యార్థినుల కుటుంబాలు ఆర్థికంగా చాల దీనమైన స్థితిలో ఉన్నాయని వారి జీవనం గడపడం కష్టంగా ఉందని బిడ్డల్ని కోల్పోయిన భాదలో తీవ్ర నిరాశ,నిస్పృహలతో జీవిస్తున్నారని కలెక్టరు తక్షణ సహాయం అందించాలని సామజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కు వినతి పత్రం సమర్పించారు.

### జాతీయ ఛాంపియన్ షిప్‌లో

## గురుకుల విద్యార్థినికి కాంస్య పతకం



**సంగారెడ్డి మే 12 (జనం సాక్షి)**
40వ హెచ్.ఎఫ్.ఐ హ్యాండ్ బాల్ జాతీయ ఛాంపియన్ షిప్‌లో సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని బుదేర చౌరస్తాలో గల సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని బి. కల్పనకాంస్య పతకం సాధించినట్లు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో బి.బి.ఏ. 2వ సంవత్సరం చదువుతున్న బి కల్పన ఈ నెల 9 నుండి 12 వరకు తమిళనాడు, తిరువణ్ణామలైలోని ఆరని వేదికగా జరిగిన 40వ హెచ్.ఎఫ్.ఐ. సౌత్ పురుషుల, మహిళల హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్‌లో కాంస్య పతకం కైవసం చేసుకున్నట్లు తెలిపారు. కామశ్య పథకం సాధించిన కల్పనకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.మాధవి కళాశాల బృందం అభినందనలు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

**మక్తల్, మే 12 (జనంసాక్షి)**
అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ ప్రభుత్వ హాస్పిటల్ నర్సులను మక్తల్ పెన్షనర్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి. గోపాలం, బి భాస్కర్ శాలువలతో ఘనంగా సన్మానించి అభినందించి అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడు బి.గోపాలం మాట్లాడుతూ 1974 నుండి ప్రతి సంవత్సరము ఇటలీకి చెందిన ప్రథమ నర్స్ ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినం సందర్భంగా మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు. నర్సుల సేవలను, కష్టాలను, త్యాగాలను గుర్తించి వారిని అభినందించుటకు, గౌరవించుటకు, ప్రోత్సహించుటకు వారికి మేము సన్మానం చేయడం జరిగిందని తెలిపారు.

నర్సింగ్ అంటే అనారోగ్యంతో బాధపడుతున్న వారు, గాయపడిన వారు, వికలాంగులు, మరణిస్తున్న వారి నిరంతర సౌరక్షణకు బాధ్యత వహించే వృత్తి వారిదని, రోగులకు ఆరాధ్య దైవం నర్సు అని, వారు ఆదర్శ మూర్తులని వారిని ప్రజలందరూ గౌరవించాలని అన్నారు. నర్సులు చేస్తున్న విలువైన పాత్రను గుర్తించి, వారిని ప్రభుత్వమే గౌరవించి, వారికి గౌరవ ప్రదమైన జీతాలు అందించేసి ప్రోత్సహించాలని బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సిద్ధి లింగయ్య, మల్లికార్జున్, పి ఈ టి లు నీలి రాఘవేందర్, ఎస్. రమేష్ కుమార్, మెడికల్ సిబ్బంది సుధాకర్, రఘు నర్సులు పాల్గొన్నారు.



# నషాముక్తి జిల్లాగా మార్చేందుకు కృషి

## అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు



**వనపర్తి బ్యూరో మే 12 జనంసాక్షి**
వనపర్తి జిల్లాను నషాముక్తి జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ప్రజావాణి హాల్లో జరిగిన జిల్లా స్థాయి నార్కోటిక్, నషాముక్త్ భారత్ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మత్తు పదార్థాల సేవించడం వల్ల జరిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించాలని, విద్యా శాఖ అధికారులతో పాటు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు గట్టి నిఘా పెట్టి గంజాయి రవాణా, సేవించే వారిని అరికట్టాలని సూచించారు. ఒకప్పుడు పట్టణ ప్రాంతానికి పరితమైన గంజాయి వాడకం గ్రామీణ ప్రాంతానికి పాకుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య మాట్లాడుతూ తమ పిల్లలు మత్తుపానియాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలపై ఒక నిఘావేసి ఉంచాలని కోరారు. విద్యాలయాలు, ఆసుపత్రులకు 100 మీటర్ల పరిధిలో పాన్, గుట్కా, సిగరెట్ వంటి పదార్థాలు అమ్మకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పెషల్ క్యాంపెయిన్‌లు నిర్వహించి యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలు, కళాశాలల ఆవరణలో మత్తు పదార్థాలు సేవించడం వల్ల జరిగే అనర్థాలపై ఫ్లెక్సీ లు కట్టి అవగాహన కల్పించాల్సిందిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. డి.సి.ఆర్.బి. డి.ఎస్పీ ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలో 2017 నుంచి గంజాయి కేసులు నమోదు అవుతున్నాయని, ఇటీవల వీపనగండ్ల మండలంలో ఒక పశువుల కాపరి గడ్డి వాములో గంజాయి దాపెట్టి ఉంచిన ఉదంతం వచ్చిందన్నారు. గంజాయి సేవించే వారు, రవాణా చేసే వారి పై పోలీస్ శాఖ గట్టి నుఘావేసి ఉంచిందని దొరికిన వెంటనే కేసులు బుక్ చేసి జైలుకు పంపిస్తున్నట్లు తెలియజేశారు. జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, పి.డి. డీఆర్డిఒ ఉమాదేవి, ఆబ్కారీ శాఖ, విద్యా శాఖ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

**వీపనగండ్ల మే 13 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల పరిధిలోని కొర్లగుంట గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. గ్రామానికి చెందిన మూడవ శంకర్, బనావత్ నాను ఇటీవల చికిత్స చేయించుకోవడం జరిగింది. సీఎం సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకోగా 47,500 /-, 20500/- రూపాయలు సిఎంఆర్ నిధులు విడుదల చేశారు. చెక్కులు అందజేయడానికి సహకారం అందించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి. రామానందరావు, బి గోపాల్ నాయక్, జి.వెంకటస్వామి, బి. రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ‘నాకు ఇందిరమ్మ ఇల్లు వద్దు’



**శివ్వంపేట మే 12 జనంసాక్షి:**
తనకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు రద్దు చేయాలని మండల పరిధిలోని గంగాయిపల్లి గ్రామానికి చెందిన చిన్న దాసరి పోచమ్మ సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శామ్యూల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోచమ్మ మాట్లాడుతూ నా కుటుంబానికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం తనకు నచ్చలేదని, ఒక కుటుంబానికి 60 గజాల ఇల్లు ఎంతమాత్రం సరిపోదని, నాకు మంజూరైన ఇంటిని రద్దు చేసి వేరే వారికి ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నట్టు పోచమ్మ తెలిపారు.



# ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు

## - జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు

**గద్వాల నడిగడ్డ, మే 12 (జనం సాక్షి)**
శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 9 అర్జీలను జిల్లా ఎస్పీ డి.ఎస్పీ మొగిలయ్య, గద్వాల, ఆలంపూర్, శాంతి నగర్ సర్కిల్ అధికారుల సమక్షంలో స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలను, పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదులలో వడ్డీకి డబ్బులు తీసుకొని ఇవ్వడం లేదని 2,భూ వివాదాలకు సంబంధించి 2,హొటల్‌ను కూల్చాడని 1,ఇతర అంశాలకు సంబంధించి 4 ఫిర్యాదులు రావడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# కన్నుల పండుగగా శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణం






**మల్దకల్ మే12 (జనంసాక్షి)**
ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైశాఖ శుద్ధ పౌర్ణమి సందర్భంగా సోమవారం శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు రమేష్ మధుసూదనాచారి రవి వేదమంత్రాలతో కళ్యాణాన్ని జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.కుర్మ జయంతి సందర్భంగా దేవాల యంలో పూజలు చేశారు. అర్చకులు రమేషాచార్యులు ఆధ్వర్యంలో కుర్మా తాబేలు పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధుసూదనాచార్యులు,రవి ఆచారి,చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో అలసత్వం వద్దు

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష




**పటాన్చెరు మే12(జనంసాక్షి)**
బల్దియా పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి పరిధిలోని రామచంద్రపురం, భారతి నగర్, పటాన్చెరు డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల పై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు డివిజన్ల పరిధిలో శంకుస్థాపన చేసిన పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. నిర్మాణ దశలో ఉన్న పనులపై అధికారులు రోజు వారి తనిఖీలు చేపట్టాలన్నారు. నిధులకు సంబంధించిన ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అభివృద్ధి పనులు నిర్లక్ష్యం వహి స్తే ఇబ్బందులు తప్పవని తెలిపారు. బల్దియా సర్కిల్ 22 ఈఈ సురేష్, డిఈ లు నరేందర్, దేవదేందర్, ఏఈ లు శివ కుమార్, దివ్య తేజలు పాల్గొన్నారు.

# రోగులకు సేవలందించడంలో నర్సులు ఎంతో కీలకం

## కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు డాక్టర్ ఆస్మా



**న్యాల్ కల్, మే 12, (జనం సాక్షి) :**
రోగులకు అత్యవసర, సాధారణ సేవలు అందించడంలో నర్సుల (ఏఎన్ఎం) సేవలు ఎంతో కీలకమని, వారి సేవలు మరువలేమని జహీరాబాద్ నియోజకవర్గపు మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు డాక్టర్ ఆస్మా కొనియాడారు. ఆధునిక నర్సింగ్ పితామహురాలిగా కీర్తించబడ్డ “ఫ్లోరెన్స్ నైటింగేల్” జన్మదినం, అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు న్యాల్ కల్ మండలంలోని మిర్జాపూర్ (బి) కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నర్సుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలో సేవలందిస్తున్న నర్సులకు ఘనంగా సన్మానించి సత్కరించారు. వారు చేస్తున్న సేవలను గుర్తు చేస్తూ కీర్తించారు. కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకురాలు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సభా, ఏఎన్ఎంలు శ్యామల, చండీదేవి, స్వప్న, వెన్నెల, సుజాత, స్వప్న, మహిళా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్నేహ, కాంగ్రెస్ పార్టీ మహిళా శ్రేణులు సురేఖ, రేణుక, విజయ, సాయిప్రియ, ఆనంద, తదితరులు పాల్గొన్నారు.




## దేవతమూర్తుల ప్రతిష్ట ఆహ్వాన పత్రికల అందజేత

**శివ్వంపేట మే 12 జనంసాక్షి:**
శ్రీ దత్తాత్రేయ మహాస్వామి, శ్రీ షిరిడి సాయిబాబా దివ్యమూర్తుల ప్రతిష్ట కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలివచ్చి స్వామివార్లను దర్శించుకోవాలని శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జూన్ 3 నుంచి 5వ తేదీ వరకు మండల పరిధిలోని గూడూరు గ్రామ శివారులో శ్రీ గురు పీఠంలో జరిగే శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనము, శ్రీ షిరిడి సాయిబాబా దివ్యమూర్తుల ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వాన పత్రికలను శ్రీ భగలాముఖి ఉపాసకులు శ్రీ శాస్త్రుల వెంకటేశ్వర్ల, శ్రీ బగలముఖి ట్రస్టు సభ్యులు శాస్త్రుల పురుషోత్తం శర్మ, దేవదత్తు శర్మలకు అదేవిధంగా తూప్రాన్‌లోని షిరిడి సాయిబాబా ను దర్శించి ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు జగదీష్ కుమార్‌కు ట్రస్టు సభ్యులందరికీ భక్తులకు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానించి, వారికీ ఆహ్వాన పత్రికలను అందజేసినట్టు శివకుమార్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో గౌరవ ట్రస్ట్ సభ్యులు పబ్బ మహేష్ గుప్తా, జిన్నారం శ్రీనివాస్ గౌడ్, రాజ్యం బిక్షపతి యాదవ్ తదితరులు ఉన్నారు.

## బడిబాటలో ఉపాధి పనుల వద్ద తల్లిదండ్రుల సమావేశం



### ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
### జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప్లా రాథోడ్

**చిన్నశంకరంపేట, మే 12 (జనం సాక్షి)**
తల్లిదండ్రుల సమావేశంలో భాగంగా బడిబాట కింద సోమవారం చిన్నశంకరంపేటలో ఉపాధి హామీ పనులు చేస్తున్న చోటకు వెళ్లి ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలపై అక్కడి కూలీలకు జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప్లా రాథోడ్ అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాసులు, అటల్ టింకరింగ్ ల్యాబ్, కంప్యూటర్ విద్య వంటి ఆధునాతనమైన సౌకర్యాలు ప్రభుత్వం కల్పించిందని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవద్దని, ప్రవేట్ పాఠశాలలకు పంపించకుండా, ప్రభుత్వ పాఠశాలలోని చక్కటి సౌకర్యాలు ఉన్నాయని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలరాజు, వినయ్ కుమార్, రతన్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా మాత కళ్యాణ మహెూత్సవానికి మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి ఆహ్వానం



**చిన్న శంకరంపేట్ మే 12(జనం సాక్షి)**
మండలంలోని అంబాజీపేట గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన రేణుక మాత ఆలయంలో ఈనెల 16, 17, 18, 19, 20 తేదీలో జరిగే రేణుక మాత సిద్ధయోగానికి, రేణుక మాత జమదగ్ని కళ్యాణ మహెూత్సవానికి మెదక్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు తాజా మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డిని అంబాజీపేట గౌడ సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోరి రాజు, సంగమేశ్వర పంతులు, గౌడ సంఘం నాయకులు సుంకర చంద్ర గౌడ్, సుంకరి మల్లేష్ గౌడ్, కోడూరి రాజా గౌడ్, సుంకరి ఏళ్ల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, మే 12 (జనం సాక్షి):**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి అని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఇతర జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజలనుండి వినతులు స్వీకరించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో భూ సమస్యలు-23 పింఛన్లు- 04, ఇందిరమ్మ ఇండ్లు-09, ఉపాధి ఉద్యోగాల కొరకు-01 ఇతర సమస్యలు -37 మొత్తం 74 దరఖాస్తులు వచ్చాయని అట్టి వినతులను సంబంధిత శాఖ అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరిం చాలని ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాల న్నారు.
తమ వినతులకు తప్పకుండ పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని అధికారులు



ప్రజలకు కలిగించేలా ప్రత్యేక శ్రద్ద వహించి.. క్షేత్ర స్థాయిలో త్వరగా విచారణ చేసి వివిధ సమస్య ల పైన వచ్చిన వినతులకు పరిష్కారం చూపాల న్నారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి సీఈవో ఎల్లయ్య, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రాయికోడ్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**రాయికోడు,మే 12 (జనం సాక్షి)**
మండల కేంద్రమైన రాయికోడ్ లోని 1996-97 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం సోమవారం ఎస్ఎస్ పాటిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. 28 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థిని విద్యార్థులు అందరు కలిసి సంబరాలు నిర్వహించడం తమరి అందరి అదృష్టమని పలువురు పూర్వ విద్యార్థులు కొనియాడారు. పూర్వ ఉపాధ్యాయులతో కలిసి ముందుగా చదువుల తల్లి అయిన సరస్వతి మాత చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పూర్వ గురువులందరికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ ఉపాధ్యా యులు మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో రాయికోడ్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం చాలా అభినంద నీయమన్నారు. అనంతరం సహా పంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు ప్రస్తుత గురుజువాడ జెడ్పిహెచ్ఎస్ పీజీహెచ్ఎం జీన్ రాజ్, ఉపాధ్యాయులు ప్రకాష్, సంగమేశ్వర్, కృష్ణయ్య, శ్రీనివాస్ గౌడ్, పూర్వ విద్యార్థులు చంద్రశేఖర్, శ్రీనివాస్,నర్సింలు, మల్లు, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేణుగోపాలుడి గరుడ సేవ

**శివ్వంపేట మే 12 జనంసాక్షి:**
మండల పరిధిలోని దొంతి గ్రామంలో అతి పురాతనమైన వేణుగోపాల స్వామి దేవాలయం ఉన్నది. ఈ దేవాలయంలోని స్వామి వారికీ ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగానే సోమవారం వేణుగోపాల స్వామి ఆలయంలో అర్చకులు, గ్రామస్తులు, భక్తులు దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత స్వామివారికి గ్రామస్తులు అంగరంగ వైభవంగా గరుడసేవ ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రధాన వీధుల్లో ఊరేగించగా మహిళలు పెద్ద ఎత్తున స్వామివారికి మంగళ హారతులు ఇచ్చారు. ఆ తర్వాత గణేష్ ఉత్సవ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గోపాలకృష్ణ



శర్మ, అర్చకులు మనీష్ పాండే, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, మాజీ సర్పంచ్ ఫణి శశాంక్ శర్మ, వివిధ పార్టీల నాయకులు లక్ష్మీకాంతం, వెంకట్ రెడ్డి, ఆముద యాదగిరి, వంజరి నరేష్, రాహుల్, భవనగారి శ్రీనివాస్, చుక్క శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్ గౌడ్‌లతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తం

### - చారకొండ ఎస్సై శంషుద్దీన్

**చారకొండ, మే 12 (జనంసాక్షి)**
సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చారకొండ ఎస్సై శంషుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలో సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్ పై సోమవారం ఎస్సై శంషుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శంషుద్దీన్ మాట్లాడుతూ గ్రామాలలో రోజు రోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని , వాటిపై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడిగితే చెప్పకూడదన్నారు. మొబైల్ యాప్ ద్వారా ఎలాంటి లోన్స్ తీసుకోకూడదన్నారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ అంజయ్య, పీసీలు శేఖర్ , బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసువాలి

**నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు**

**ఎస్సీ కాలనీ నీటి సమస్యపై సత్వర పరిష్కారానికి చర్యలు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**చిలప్ చేడ్, మే 12 (జనంసాక్షి) :** రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసువాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రైతులకు సూచించారు. సోమవారం నాడు మండలంలోని భూభారతి రెవెన్యూ సదస్సును గౌతపూర్ గ్రామంలోని జిల్లా, మండల పరిషత్ పాఠశాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును పరిశీలించారు. ఎస్సీ కాలనీ నీటి సమస్యపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టంపై పైలట్ ప్రాజెక్టు కింద చిలప్ చేడ్ మండలాన్ని ఎంపిక చేసి రైతుల నుండి సలహాలు, సూచనలు, భూ సంబంధత సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 16 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు 13 గ్రామాల్లో సదస్సులు పూర్తి అయినట్లు తెలిపారు. హెల్ప్ డెస్క్ ను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని







సూచించారు. ప్రజల దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్, రైతులు భూ సంబంధిత సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల సర్వే క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. దరిపల్లి సంతోష వికలాంగురాలు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో తనకు అవకాశం కల్పించాలని కలెక్టర్కు విన్నవించారు. అర్హత మేరకు చర్యలు చేపడతామని చెప్పారు. ఎస్సీ కాలనీలో నీటి సమస్యపై కలెక్టర్ స్పందిస్తూ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రెటరీని ఆదేశించారు. కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ సహదేవ్, కొల్చారం తాసిల్దార్ శ్రీనివాసాచారి, ఎంపీడీవో ఆనంద్, డిప్యూటీ తాసిల్దార్ సింధుజ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్స్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రాంరెడ్డి**



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 12 (జనం సాక్షి):** వరి ధాన్యం కొనుగోలులో ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ రైతులను దోచుకుంటున్న మిల్లర్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిపిఎం నారాయణపేట జిల్లా కార్యదర్శి జి వెంకట్రాంరెడ్డి అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా పరిధిలోని మరికల్ మండలం పసుపుల,నర్వ మండలం రాంపూర్ వద్ద ఉన్న రైస్ మిల్లులను సిపియం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామారెడ్డి,గోపాల్ బృందం పరిశీలించింది. రాంపూర్ గేట్ వద్ద ఉన్న రైస్ మిల్లు దగ్గర ధాన్యం విక్రయించేందుకు వచ్చిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరికల్ మండలానికి చెందిన సాయిబాలాజీ పారాబైల్డ్ రైస్ మిల్,నర్వ మండలం రాంపూర్ సాయిరాం రైస్ మిల్లు యాజమాన్యం వద్ల కొనుగోలులో తరుగు పేరుతో,సంచి తూకం పేరుతో సుమారు 6 నుండి 7 కేజీల వరకు దోచుకుంటున్నారని అన్నారు. రైతుల పక్షాన అక్కడినుండే సంబందిత డిఎస్ఓ,కలెక్టర్ పీఎస్ కు ఫోన్ ద్వారా కంప్లైంట్ చేశామన్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి సంబందిత అధికారులతో




కలిసి రైస్ మిల్లు లను పరిశీలించి రైతులను దోచుకుంటున్న మిల్లర్స్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి రైతులనుండి దోచుకున్న దాన్యం డబ్బులు రైతుల ఖాతలో జమచేయాలని, లేకపోతె ఆందోళనకు



దిగుతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మహేందర్, సిపిఎం నాయకులు చంద్రాములు ఉన్నారు.

# మృతదేహం లభ్యం



**నార్సింగి మే 12 జనం సాక్షి** నార్సింగి మండల పరిధి గ్రామమైన నర్సంపల్లి అటవీ ప్రాంతంలో ఆదివారం లభ్యమైన గుర్తు తెలియని వ్యక్తి శవం ఆచూకీ లభించింది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లా ఉలవపాడు మండలం చాగల్లు గ్రామానికి తుళ్ళూరు యానాది చేగుంట మండలంలో మేస్త్రి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత మార్చి 23 న తన ఇంట్లో శుభ కార్యం ఉండడం తో తన తండ్రి అయిన తుళ్ళూరు వెంకయ్య తండ్రి పెద్ద యానాది ను తన స్వగ్రామం నుంచి చెగుంట లోని గృహానికి తీసుకుని వచ్చాడు. అనంతరం మార్చి 24 న వెంకయ్య తప్పిపోయాడు. వెంకయ్యకు అనారోగ్యం వల్ల మతిస్థిమితం సరిగ్గా లేక ఎవ్వరినీ గుర్తు పట్టకపోవడం, ఏది గుర్తు ఉండకపోవడం జరిగేది. తప్పిపోయిన వెంకయ్య కోసం చాలా చోట్ల వెతికినా అతని ఆచూకీ లభించలేదు. ఆదివారం నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృత దేహం లభ్యమైన విషయం తెలుసుకుని, మృతదేహం వద్ద లభ్యమైన ఆధారాలతో తుళ్ళూరు యానాది మృత దేహం తప్పిపోయిన తన తండ్రి వెంకయ్య దేనని గుర్తించి స్థానిక ఎస్ఐతో సంప్రదించారు. ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ వివరాలను సేకరించి మృతి దేహాన్ని యానాది కి అప్పగించారు.

# నేడే రాజీవ్ యువ వికాసం పథకం ఇంటర్వ్యూలు

**వెల్దండ మే 12 (జనంసాక్షి) :** రాజీవ్ యువ వికాసం కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక కొరకు వెల్దండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు తెలిపాయి. 13వ తేదీన చెక్కుర్ పెద్దాపూర్, కుప్పగండ్ల ,కేస్లీ తండా, మర్రిగుంట తండా, శంకర్ కొండ తండా, చౌదర్పల్లి



,నారాయణపూర్ తండా, పల్గు తాండ రాఘా యిపల్లి గానుగట్టు తండా, బర్కత్ పల్లి, చెదురుపల్లి, బొల్లంపల్లి ,బండోని పల్లి ,ఉబ్బల గట్టు తాండ, 14వ తేదీన పోతేపల్లి, లింగారెడ్డిపల్లి ,సిలోని బావి తాండ, బైరాపూర్ ,పోచమ్మ గడ్డ తండా, ఎంజి కాలనీ తండా ,నగారగడ్డ తండా ,అల్లం తోట బాయి తండా, వెల్దండ ,కంటోనీ పల్లి, గుండాల, 15వ తేదీన అజిలాపూర్, కుందారం తండా కోట్ర రాచూర్, తిమ్మినోని పల్లి జరుగుతాయని ఇంచార్జ్ ఎంపీడీవో లక్ష్మణ్ నాయక్ తెలిపారు.